RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER

PUBLISHED FROM
VISAKHAPATNAM

₹ : 5

Call : 9346960601
9866113513

సంపుటి : 11 సంచిక : 23 2017 జూలై 16-31 పేజీలు : 8

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో 11 వ. సంవత్సరం

CHRISTAVANAADU, P B NO. : 2, ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. WhatsApp : 8333012184
● www.christavanaadu.weebly.com ● www.facebook.com/christavanaadu
● christavanaadu@gmail.com ● christavanadu@gmail.com ● christavanaadu1@yahoo.co.in


**Living Word Theological College**

*Admissions are in progress*

Contact for more information and for prospectus at office :
# 101, YMCA Complex,
S.D. Road
Sec'bad - 3. T.S.
040-27804433



Director : Dr.Dhana Raju Kota




## అత్యున్నతుడు

(గత సంచిక తరువాయి) నాటినుండి నేటివరకు ప్రజల్లో జరిగిన జరుగుతున్న చర్చలే అందుకు రుజువు. యేసు జననానికి ముందు జరిగిన అనేక సంఘటనలే గాక యేసు జననం నుంచి మరణం, ఆ తర్వాతి సంగతులకు హోలీ బైబిలు సాక్ష్యమిస్తుంది. అలా హోలీ బైబిలు చరిత్రను తెలుపుతుందన్నదాంట్లో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

యేసు తన జీవన విధానంలో ఏనాడూ ఆడంబరాలకు పోలేదు. ఆయన్ని వెంబడించిన వారూ పోలేదు. లోకానికి సేవకునిలా పరిచారం చేయుటకు వచ్చానన్నారు. తనకోసం ఆస్తులు కూర్చుకునే అవకాశాలు మెండుగా ఉన్నా వాటి ఊసే ఆయన బ్రతుకున కనబడదు. దాన్నే ఆయన శిష్యులూ పాటించారు. 2లో




జీవుడికి ప్రధాన శత్రువు కోరిక

- కందాడై రామానుజా చార్యులు



సాతాను అన్నీ దోచుకోగలడేమోగాని నీకు దేవునికి మధ్య ఉన్న సంబంధాన్ని మాత్రం దోచుకోడు.

-సామ్యూల్ ఆర్.పట్టా
హైద్రాబాద్



పుట్టేటప్పుడు ప్రతివారు జీరోగానే పుడతారు. జీవితం హీరో అయ్యే అవకాశమిస్తుంది. దాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- షాయాజీ షిండే,
'ఊసరవెల్లి' సినిమాలో

## కనబడుట లేదు



ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి మా తండ్రిగారైన శ్రీ మద్దిరాల పరసయ్య గారు. ఆయన పుట్టిన తేదీ 4-3-1944. మేము విజయవాడ వాస్తవ్యులం. మునగపేట మా ఊరు. 15-07-2011న మా తండ్రిగారు విజయవాడలో ఇంటినుండి వెళ్లిపోయారు. అప్పట్నుంచీ మేము వెతుకుతూనే ఉన్నాం. ఆయన మీలో ఎవరికైనా, ఎక్కడైనా కనబడితే వెంటనే మాకు తెలియజేస్తారని ఆశిస్తున్నాం. ఉద్యోగరీత్యా మేము విశాఖపట్నంలో ఉంటున్నాం. ఆయన రాకకోసం ఎదురుచూస్తూనే ఉన్నాం. ఆయన ఎక్కడున్నా వెంటనే రావాలని కోరుకుంటూ దేవున్ని ప్రార్థిస్తున్నాం. మీరూ ప్రార్థించాలని కోరుతున్నాం. నాన్నగారూ! మీరెక్కడున్నా వెంటనే తిరిగి వచ్చి మమ్మల్ని సంతోషింపజేస్తారని ఆశిస్తున్నాం.

ఇట్లు.. *మీ కుమార్తె విజయకుమారి మరియు కుటుంబీకులు.*

**అడ్రసు : శ్రీనివాస రెసిడెన్సి, టిఐసి పాయింట్, ఆరిలోవ, విశాఖపట్నం - 40. ఫోన్ : 9440817655**

**బిషప్ కె.సుందర్ సింగ్, అశోక సింగ్ దంపతుల**

**విదేశీయానం!**



అమెరికా, యూకె, జర్మని తదితర దేశాలు సందర్శించేందుకు వెళ్తున్న మాకత్యంత ప్రియులు & మా సంఘ ఛైర్మన్ గారైన బిషప్ కె.సుందర్‌సింగ్, అశోక సింగ్ దంపతులకు ఇవియే మా హార్థిక

**శుభాభినందనలు!**

- విశాఖ బాప్టిస్టుల తల్లి సంఘమైన 'ఆంధ్రాబాప్టిస్ట్ చర్చ్' (రుద్రవారి వీధి, విశాఖ-1)
చర్చ్ ఎగ్జిక్యూటివ్ & మెంబర్స్

## రెవ.డా.డేవిడ్‌రాయి కి ఆంధ్రా యూనివర్సిటీ 'డాక్టరేట్'!



విజయనగరం, విశాఖలో బాప్టిస్టు సంఘాల్లో కాపరిగా సేవలందించి, నేడు స్వంతంగా రాయి మినిస్ట్రీస్ తరపున సేవ చేస్తున్న రెవ.డా.డేవిడ్‌రాయి ఆంధ్రా యూనివర్సిటి డాక్టరేట్ పొందినవారు. వీరికి 2009 సం॥లో ఆంధ్రాయూనివర్సిటీ వారు డాక్టరేట్ ఇచ్చారని ఆయన 'క్రైస్తవనాడు'కు తెలిపారు. వీరి పూర్తి పేరు – రాయి డేవిడ్ సత్య పూర్ణ రాజ్. వీరి రీసెర్చ్ అంశం "ప్యాషన్ అండ్ కాన్‌ఫ్లిక్ట్ ఇన్ ది సెలెక్టెడ్ ప్లేస్ ఆఫ్ జార్జ్ బెర్నార్డ్ షా" (మిగతా 2లో)

## విశాఖ "సెంట్రల్ కమిటీ" షట్టర్ క్లోజ్?

- ఒకప్పుడు ఘనంగా 'సెంట్రల్ కమిటీ'ని ప్రారంభించిన ప్రముఖులు? ఇప్పుడు మూసేయనున్నారా?
- దాని ద్వారా ఎంతో చేసేస్తారని భావించిన పాస్టర్లు, విశ్వాసులు! ఇప్పటి వరకూ ఏదీ చెయ్యని వైనం!!
- ఇప్పుడు 'ఎపెక్స్' పేరుతో మరొకటి! దీన్లో అనేక 'వింగ్'లట! ప్రతి 'వింగ్'కి ఓ కమిటీ..ట!
- ఆనాడు స్థాపించిన దాంతోనే ఎవరికీ ఉపయోగంలేదు.. ఇప్పుడు కొత్తగా ఎపెక్స్ అంటూ ప్రారంభించి ఎవర్ని ఉద్ధరిస్తారంటున్న విశాఖలో.. పాస్టర్లు, విశ్వాసులు, చోటా నాయకులు?!
- ఎవరే కమిటీ ప్రారంభించినా వారు, వారి కుటుంబాల కోసమే అవి ఉపయోగపడొచ్చేమోగాని, క్రైస్తవ సమాజానికి ఏమేలూ చేయవంటున్నదో వర్గం
- 'ఎపెక్స్'కు పోటీగా 'ఎఫెక్ట్' కమిటీ వేస్తానంటున్న మరో మిషనరీ?!
- రెవ.విన్సెంట్ జెకర్యా 'ఎపెక్స్'కి చెందుతారా లేక రాష్ట్రస్థాయి సదస్సులు విజయనగరం, విశాఖ జిల్లాలో నిర్వహించిన 'ఆలీవర్ రాయి'తో ఉంటారా అని ప్రశ్నిస్తున్న కాపర్లున్నారని వింటున్నాం.

అందుక్కారణం – ఎపెక్స్ ద్వారానే ఇకపై విశాఖలో సేవలు జరగాలని 'ఎపెక్స్' మీటింగ్‌లలో నిర్ణయించారట. దాని మరచి ఈమధ్యే బీమిలి ప్రాంతానికి చెందిన ఆలీవర్ రాయి ఏర్పాటు చేస్తున్న రాష్ట్రస్థాయి సదస్సులో ఈయన వెలిబుచ్చిన అభిప్రాయాలే అంటున్నారు రెండింట్లోను పాల్గొన్నవారు. దీనిపై రెవ.విన్సెంట్ జెకర్యా ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే!

ఇంకా ఎన్నో రకాల చర్చలకు దారితీసిన 'ఎపెక్స్'కు సంబంధించిన ఓ ముఖ్యవ్యక్తి విదేశీ పర్యటనలో ఉండడంవల్ల పూర్తి సమాచారం లభ్యం కావట్లేదు. 'ఎపెక్స్'ను వ్యతిరేకిస్తున్న వారిలో కొందరు పేరొందిన పాస్టర్లున్నారని తెలుస్తోంది. ఆయన వచ్చిన తర్వాత ఎవరెలా స్పందిస్తారో.. ఇది ఎంతవరకు వెళ్తుందో అన్న ఆందోళనలో అనేక పాస్టర్లున్నారని వింటున్నాం. **(మరిన్ని విషయాలు రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో –ఎడిటర్)**



ఆలీవర్ రాయి ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతున్న రెవ.విన్సెంట్ జెకర్యా

## పరిశుద్ధాత్మను గురించి...



**బిషప్ ఎం.ఎ.పాల్ (విశాఖ) గారు**

**పూర్తి వివరణలు ఇవ్వనున్నారు. 'క్రైస్తవనాడు' 12వ, సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భాన ఆగస్టు (16-31) లో వెలువడే ప్రత్యేక సంచిక నుండి ఆ వివరణలు...**

**పాఠకులు చదువగలరు - ఎడిటర్.**

## ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ (విశాఖ)లో వర్గపోరు!

- ❑ విశాఖపట్నం కంచరపాలెం ప్రాంతంలోనున్న ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్‌లో వర్గపోరు తారాస్థాయికి చేరుతున్నట్లు వినికిడి!
- ❑ కోర్టు మెట్లెక్కిన వైరి వర్గాలు? ❑ లాయర్ల చుట్టూ తిరుగుతున్న వైనం?
- ❑ 'క్రైస్తవనాడు'కు కొంత సమాచారం అందింది. మరింత సమాచారానికై ప్రయత్నిస్తున్నాం.

**ఇరుపక్షాల వాదన ఆగస్టులో అందిస్తాం. ఈలోపున సంఘంలో విశ్వాసుల మధ్య సామరస్య వాతావరణం నెలకొనేట్లు ప్రార్థించాలని కోరుతున్నాం** –ఎడిటర్.

## గాజువాక బాప్టిస్ట్ చర్చ్‌లో గొడవలు.. రెండు ఆరాధనలు!

❑ విశాఖ జిల్లా గాజువాకలో యునైటెడ్ బాప్టిస్ట్ చర్చ్‌లో గొడవలు ❑ రెండు వర్గాలుగా విడిపోయిన విశ్వాసులు ❑ సంఘానికి తాళం వేసిన ప్రభుత్వాధికారులు ❑ అధికారులు, పోలీసుల సమక్షంలో ఆదివారంనాడు రెండు ఆరాధనలు జరుపుకుంటున్న వైరి వర్గాలు!



**హైందవ గ్రంథాల్లో యేసు అంటూ రకరకాల పుస్తకాలు రాస్తున్న కోవలో డా.హేమలత చేరిపోవడం, వారు రాసిన పుస్తకంపై హిందూ ధర్మాచార్య ప్రతిష్ఠాన్ వారు రకరకాలుగా స్పందించడం అనవసర వివాదాలకు దారితీస్తోంది. ఇతర గ్రంథాల్లో క్రీస్తు ఉన్నాడంటూ ప్రకటించడం వల్ల ఎవరూ క్రైస్తవులుగా మారరు. అవి రాస్తున్న వారి కుటుంబాల్లోనే యేసుని నమ్మనివారున్నారని వింటున్నాం. అందుక్కారణం - అలాంటి రాతల్నిబట్టి యేసుని అంగీకరిస్తారన్నది పరిశుద్ధగ్రంథానికి వ్యతిరేకం కాదా అన్నది లేఖనాల్లో పట్టున్నవారి ప్రశ్న - బ్రదర్ వైకెయార్.**

(మొదటిపేజీ తరువాయి) అందుకు సంబంధించిన వివరాలు.. 'క్రైస్తవనాడు'లో ఆ ఆర్టికల్ గురించిన వివరణలో పాఠకులకు అందిస్తాం.


క్రైస్తవుల్లో 'డాక్టరేట్స్' ఎవరు? పనికిమాలిన సంస్థల ద్వారా డాక్టరేట్ తదితర బిరుదులు పొంది, తమ పేర్లకు ముందూ, వెనుక తగిలించుకొంటూ లోకాతిశయం వెలగబెడుతున్నదెవరో తేటతెల్లంచేయాలన్నది అనేకుల కోరిక. దాన్ని అతి త్వరలోనే తీర్చేందుకు మావంతు ప్రయత్నం మేం మొదలెట్టేసాం. మీకు తెలిసిన వివరాలు ఇంకేమైనా ఇంకెవరి గురించైనా ఉంటే మాకు తెలుపగలరని కోరుతున్నాం. ఇది క్రైస్తవుల్లో అనవసర అతిశయాల్ని తీసేస్తుందన్నది అనేకుల నమ్మకం. దాన్నే ఈ విధాన మేం 'క్రైస్తవనాడు' ద్వారా అందరికీ తెలుపుతున్నాం. తెలుపుతూనే ఉంటాం!

## 'క్రైస్తవనాడు'లో ఆర్టికల్ పై స్పందన!



డాక్టరేట్ తదితర డిగ్రీలు, బిషప్ తదితర బిరుదులపై 'క్రైస్తవనాడు'లో వచ్చిన దానిపై చాలామంది స్పందిస్తున్నారు. రకరకాల వాదనలు వినిపిస్తున్నారు. అందు విశాఖలో సీనియర్ సేవకులు రెవ.డా.నక్కా కృపారావు ఒకరు. వారు మొన్నీమధ్యే ఓ కార్యక్రమానికి ప్రసంగానికి వచ్చారు. ఆ సందర్భంలో 'క్రైస్తవనాడు'లో వచ్చిన ఆర్టికల్‌ను బట్టి ఆయన తన 'డాక్టరేట్'ను గురించి చెప్పారు. తన పరిశోధనా థీసిస్‌ను సబ్‌మిట్ చేయగా దానిని బట్టి తనకు డాక్టరేట్ వచ్చిందనీ ఆ సందర్భాన ఆయన అక్కడున్న వారికి తెలిపారు. ఆ కార్యక్రమంలో 'క్రైస్తవనాడు' కుటుంబీకులూ పాల్గొన్నారు.

**డాక్టరేట్, బిషప్ తదితర బిరుదులకు సంబంధించి గత 'క్రైస్తవనాడు'ల్లో ఇచ్చిన ఆర్టికల్ పాఠకుల కోరికమేరకు 5వ, పేజీలో మరోసారి ఇచ్చాం - ఎడిటర్.**




**(మొదటిపేజీ తరువాయి)** అలా జీవించుట లోకాన యేసు శిష్యులకే సాధ్యం. ఆ పేరున దొంగలూ నేడెక్కువగానే ఉన్నారు. వీరు ఆస్తులు పోగేసుకొంటూ క్రీస్తు పేరుచెప్పుకోవడం హేయం. యేసు తలవాల్చుకొనుటకు తనకు స్థలం లేదని చెప్పుకున్నారు. ఆయన్ను ఆనాడు వెంబడించిన శిష్యులూ అదే మాదిరి చూపారు. ఆ మాదిరినే కనబరచేవారు నేడూ ఉన్నారు.. ఉంటారు. అంతగొప్ప మాదిరి కనబరిచిన ఆధ్యాత్మిక నాయకుడైనా లేక నాయకురాలైనా యేసుకు ముందుగాని యేసుకు తర్వాతగాని ఎవరూ చరిత్రలో కనబడలేదన్నది నిజమా కాదో ఆలోచిస్తే తెలిసి పోతుందెవరికైనా! మరణ సమయంలోను తన్ను బాధించేవారిని క్షమించమనడం ఆయన ఓర్పుకు ప్రేమకు పరాకాష్ఠ. సిలువ శిక్ష సమయంలోను ఓ దొంగకు పశ్చాత్తాపం కలిగేట్లు కనిపించారు. తద్వారా దొంగకు తానిస్తానన్న రక్షణను ఇచ్చారు. **'నాయొద్దకు వచ్చువాని నేనెంత మాత్రమును తోసివేయను'★** అని తాను చెప్పిందాన్ని ఆ దొంగయెడల నెరవేర్చి చూపారు యేసు. ప్రపంచ చరిత్రలో అపూర్వఘట్టంగా చెప్పబడే మరణాన్ని జయించుటన్నదాన్ని చేసి చూపారు. నాడనేకులకు కనబడ్డారు. అలా తన్నుతాను లోకానికి ప్రత్యక్షపరచుకున్న విధానం ఆధ్యాత్మికంలో మహిమోన్నతం. ఇలా చెప్పుకొంటూపోతే 'అత్యున్నతుడు' అనిపించుకొనేందుకు కావల్సిన అన్ని లక్షణాలు యేసులోనే చూడగలం అన్నది క్రైస్తవ విశ్వాసం. దానికి బలం హోలీ బైబిల్లో రాయబడిన యేసు చరిత్రే.

లోకంలో జననం నుంచి మరణం వరకు రాయబడిన యేసు చరిత్ర ఆయనే 'అత్యున్నతుడు' అంటుంది. ఆయనేమో ఆయనకు మనకు తండ్రియైన దేవుడే అత్యున్నతుడు అంటారు. అది యేసుక్రీస్తు తన తండ్రికిచ్చిన గౌరవం. దాన్నే తన శిష్యులకూ నేర్పారు. నేడందుకు విరుద్ధంగా అనేకమంది ఆధ్యాత్మిక నాయకులన్న వారు తమ్మెతాము గొప్పచేసుకొనుట చూడగలు గుతున్నాం. వీరికి, 'అత్యున్నతుడు' అయిన యేసుక్రీస్తుకి జీవన విధానంలో ఎంత తేడా? ఆలోచించాలి!

తమ మతాల్లో ఇతరుల్ని చేర్చుకొనేందుకు సముద్రాలు దాటి వెళ్లిన వారిని ఆయన గద్దించారు. అలా చేస్తే వారిని నరకపాత్రులు చేస్తున్నారనీ వారిని హెచ్చరించారు. అలా మతాలు మార్చే వారిని గద్దించిన యేసుక్రీస్తు శిష్యుల్ని నేడు మతం మార్చే వారంటున్నారు. ఇది చాలా బాధాకరం. ఎవరూ ఎవర్నీ బలవంతంగా మతాలు మార్చలేరు. అంతెందుకు నేటి క్రైస్తవ కుటుంబాల్లోనే మిగతా వారెందరో క్రైస్తవ్యాన్ని అంగీకరించని వారుగా ఉన్నారు. ఈ విషయంలోను యేసు బోధ నిరాక్షేపనీయమే.. అత్యున్నతమే. అందుకే ఆయన ఆధ్యాత్మికంగానే గాక ఓ మనుష్యునిగాను అత్యున్నతంగానే జీవించారు. 'నన్ను చూస్తే దేవున్ని చూసినట్లే' అని ఆనాటి జనాంగానికి యేసు చెప్పారు. ఆయనకు ముందూ అలా చెప్పుకున్న వారు లేరు. ఆయన తర్వాతా అలా అనేంత సాహసం ఎవరూ చేయలేదన్నది సత్యదూరం కాదు. అలా జీవించిన యేసుకి శిష్యులముగా మా సంతోషం పరిపూర్ణమౌతుంటుంది. అందుకు దేవునికి స్తోత్రము.

## యేసు కు సాదృశ్యం ఇదా?!

**సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది హోలీ బైబిల్లో పట్టున్నవారి మాట. అలా చూపుతూ బోధించు వారికి అది తెలిసేదెన్నడో?**





## పరిశుద్ధాత్మ అంటే పావురమా?!

పరిశుద్ధాత్మన్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? హోలీ బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం - బ్రదర్ వైకెయార్

# అపొస్తలుల కార్యములు - ఓ వివరణ!

**'అపొస్తలుల కార్యములు' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**

**2**



**తె**లంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు **– ఎడిటర్.**

ప్రశ్న : **అపొ.కార్యములు 1:4 నందు వ్రాయబడినట్లుగా, యేసుక్రీస్తు శ్రమపడిన తరువాత తాను 40 దినములు చేసిన పరిచర్య క్లుప్తముగా వివరించుము?**

**జవాబు :** యేసుక్రీస్తు శ్రమపడిన తరువాత అనగా సిలువ మరణము పొందిన తరువాత మూడవదినమున పునరుత్థానము ద్వారా తిరిగి మహిమ శరీరము పొందుకున్నాడు. ఆ తరువాత తన ప్రత్యక్షతలు అపొస్తులకును మరియు స్త్రీలకు కూడా దయచేసి, వారిని ఆదేశించినట్లు 4 సువార్తల్లోనూ చదువగలము. యేసుక్రీస్తు తాను మహిమ శరీరములో ఉన్నందున 40 దినములు తన ప్రత్యక్షత దయచేయుట మరియు ప్రత్యక్షమగుట ఆ తదుపరి తన ప్రత్యక్షతలు శిష్యులకు కూడా తెలియకుండా జరుగుచుండెను. కనుక ఆ 40 దినములలోని ప్రతి దినము తన ప్రత్యక్షతలు ఏమైయుండెనో వాటిని ఒక వరుసక్రమములో వారు వ్రాయలేదు.

బైబిల్‌లోని 4 సువార్తల్లోనూ వ్రాయబడిన యేసుక్రీస్తు ప్రత్యక్షతలు పఠించిన బైబిల్ పండితులు ఆయన తన భక్తులకు వరుస క్రమములో ఈ దిగువ 11 ప్రత్యక్షతలు ఇచ్చి యున్నట్లుగా అభిప్రాయపడుచున్నారు.

**1) మొదటి ప్రత్యక్షత మగ్దలేనే మరియకు :–** ఈ స్త్రీ ఇతర స్త్రీలతో పెందలకడ యేసు సమాధియొద్దకు వచ్చినది (మార్కు 16:14) వారు యేసు సమాధియొద్దకు వచ్చి, సమాధి తెరువబడుట చూసిరి. ఇతర స్త్రీలు వణుకుచు పారిపోయిరి (మార్కు 16:8) కానీ మగ్దలేనే మరియ అచ్చటనే ఏడ్చుచుండెను (యోహాను 20:1–13) అచ్చట ఆమె యేసు యొదటి పునరుత్థాన ప్రత్యక్షత పొందుకొనెను (మార్కు 16:9) ఆమె వెళ్లి దు:ఖపడుచు యేడ్చుచున్న శిష్యులకు తెలియజేసెను కాని వారు నమ్మలేదు (మార్కు 16:10–11).

**పాఠము :–** ఆశగల ప్రాణమును దేవుడు తృప్తిపరచును.

**2) రెండవ ప్రత్యక్షత ఇతర స్త్రీలకు :–** దూత సందేశము వినిన ఈ స్త్రీలు భయముతోను, మహా ఆనందముతోను పరిగెత్తుచుండగా యేసుక్రీస్తు తన ప్రత్యక్షత వారికి దయచేసాడు (మత్తయి 28:8–10). మగ్దలేనే మరియ ప్రాణము తెగించి సమాధియొద్ద నిలిచి మొదటి ప్రత్యక్షత పొందుకొనినది ఇతర స్త్రీలు భయముతో పరుగెత్తినను వారు యేసును ప్రేమించినవారు కనుక వారు ఈ ప్రత్యక్షత పొందుకొన్నారు.

**పాఠము :–** యేసుక్రీస్తు తన ప్రత్యక్షత తన్ను ప్రేమించుచున్న భక్తులకు దయచేసాడు. అప్పటి క్రూరుడైన పిలాతు హేరోదు, ప్రధాన యాజకులు ఇతరులు పొందలేదు. మనము ఆయనను ప్రేమించుచున్నాము కనుక ఒక దినము ఆయన ప్రత్యక్షత మధ్యాకాశములో పొందుకుంటాము (హెబ్రీ 9:28)

**3) మూడవ ప్రత్యక్షత :–** పేతురు పొందుకున్నాడు (1 కొరింథీ. 15:5)

**4) నాల్గవ ప్రత్యక్షత :–** యెరూషలేము నుండి ఎమ్మాయి గ్రామమునకు ప్రయాణము చేయుచున్న ఇద్దరికీ అనగా క్లెయిఫా మరియు లూకా (లూకా 24:13–18). ఇచ్చట రెండవ వ్యక్తి లూకా అని బైబిల్ పండితుల అభిప్రాయము. ఎందుకనగా లూకా సువార్త గ్రంథకర్త తానే అని అయినను, అపొస్తులకార్యము గ్రంథకర్త తానే అని అయినను, ఎచ్చటను వ్రాసుకొనలేదు. అట్లు (లూకా 24:18) లో తన పేరు వ్రాసుకొనుటకు అవకాశము ఉన్ననూ ఆయన వ్రాసుకొన లేదు. ఈ ఇద్దరు యేసు సిలువ మరణమును బట్టి దు:ఖించుచుండిరి కనుక వారు యేసు ప్రత్యక్షత పొందుకున్నారు ( లూకా 24:31)

**పాఠము :–** హృదయశుద్ధిగలవారు ధన్యులు వారు దేవుని చూచెదరు (మత్తయి 5:18).

**5) ఐదవ ప్రత్యక్షత 10 మంది శిష్యులు పొందుకొనుట :–**

మొదటి 4 ప్రత్యక్షతలు యేసుక్రీస్తు పు:నరుత్థానం పొందిన అదే ఆదివారం తన భక్తులకు దయచేసాడు. ఈ ప్రత్యక్షత కూడా యేసుక్రీస్తు అదే ఆదివారం తోమా కాకుండా మిగతా 10 మంది శిష్యులకి దయచేసాడు (యోహాను 20:19–24)

**పాఠము :–** తోమావలె కాకుండా మనము పరిశుద్ధుల సహవాసము కలిగి యుండవలెనని యేసు కోరుచున్నాడు.

**6) ఆరవ ప్రత్యక్షత :–** ఎనిమిది దినముల తరువాత ఆదివారము 11మంది శిష్యులకు, అనగా తోమా కూడా ఉండిఉండగా ఆయన తన ప్రత్యక్షత వారందరికీ దయచేసెను (యోహాను 20:26–29). ఈ తోమా మన భారతదేశమునకు అపోస్తులుడుగా వచ్చి యేసుక్రీస్తు సాక్షిగా జీవించి హతసాక్షిగా మరణించెను.

**పాఠము :–** దేవుని ప్రేమించు వారు తమ నిరీక్షణ వలన దేవుని ఆశీర్వాదములు కోల్పోయినను ఎవరు తప్పిపోకుండుటకు దేవుడు అట్టివారిని తిరిగి తన యొద్దకు ఆకర్షించుకొని వారిని ఆశీర్వదిస్తాడు.

**7) ఏడవ ప్రత్యక్షత :–** (యోహాను 21:1–24) ఏడుగురు అపొస్తలులు యేసుక్రీస్తు సాక్షిగా ఉండుటకు బదులు తిరిగి తిబెరియా సముద్రము (గలీలయా సముద్రము) నందు చేపలు పట్టుటకు వెళ్లిరి. అచ్చట వారు ఏమియు చేపలు పట్టలేదు, వారు తిరిగి యేసు మాట చొప్పున వలవేసి 153 గొప్ప చేపలను పట్టగలిగిరి. ఆలాగున యేసు తిరిగి వారిని తన పరిచర్యలోనికి ఆకర్షించుకున్నాడు. ఇట్లు పేతురును బట్టి వారంతా చేపలు పట్టుటకు పోయిరి. ఇకముందు ఇట్టిపనులు ఆయన చేయకుండుటకు యేసు అతనితో నా గొర్రెలను కాయుము, మేపుము అని సూచించాడు.

**పాఠము :–** దేవుని పరిచర్య చేయుటకు మనము అనుకొనినప్పుడు దేవుడు సూచకక్రియలను తిరిగి జరిగించి, తిరిగి తన సేవలో మనలను కొనసాగనిస్తాడు.

**8) ఎనిమిదవ ప్రత్యక్షత :–** మత్తయి 28:16,17 ఈ ప్రత్యక్షత గలీలయ కొండపై ఇచ్చాడు (మత్తయి 28:10, 28:16) ఇచ్చట 11మంది శిష్యులు కలరు.

**పాఠము :–** శిష్యులకు ఆజ్ఞ పంచినట్లు మనము చేయవలసినది ఆయన తెలియజేసెను.

**9) తొమ్మిదవ ప్రత్యక్షత :–** 1 కొరింథీ 15:6 సుమారు 500 మందికంటే ఎక్కువ మంది కూడియుండగా (ఏ సమయము ఎచ్చట అని ఇచ్చట వ్రాయబడలేదు)

**10) పదియవ ప్రత్యక్షత :–** 1 కొరింథీ 15:7 యేసు తన సహోదరుడైన యాకోబునకు

**పాఠము :–** మన బంధువులను రక్షణలోనికి నడిపించాలి.

**11) అపొ.కా.1:2–6** యేసు తాను పరమునకు రానై యుండగా 11 మంది శిష్యులకు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



ప్రేమతో.. బ్రదర్ వై.కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

## అసంతృప్తి

**లో**కంలో అనేకసార్లు అసంతృప్తికి లోనౌతుంటాం. అది మాటల్లోను చేతల్లోనూ ప్రస్ఫుటంగానే కన్పడుతుంది. చేసే ఉద్యోగంలో పైపైకి వెళ్లేందుకే ఏవరైనా ప్రయత్నిస్తుంటారు. వ్యాపారాల్లోనున్న వారి గురించైతే చెప్పక్కర్లేదు! రోజుకో కొత్త ఐడియాతో మిగతా వారి కంటే ముందుకు దూసుకెళ్లాలనే ధోరణి కన్పరుస్తుంటారు. ఇలా అనేక రకాలుగా ఆయా జీవితాలు గడుపువారందరూ తమకున్నది చాలదన్నట్లు... మరింకేదో పొందాలన్నట్లు ప్రవర్తిస్తారు. తమకు తెలియకుండానే తమ జీవితంలో అసంతృప్తి అన్నది ఓ భాగమైపోతుంది. అలా తమ బ్రతుకు కాలమంతా అసంతృప్తితోనే బ్రతికేస్తుంటారు. ఇప్పటికి తమకున్నది చాలు! ఉన్నదాంట్లోనే సంతోషంగా తృప్తిగా ఉండామనుకునే వారి శాతం బహు తక్కువగానే కన్పడుతుంది. ఉద్యోగ వ్యాపారాల్లో ముమ్ముందు కెళ్లుట తప్పా? అదెన్నటికీ తప్పుకాదు. కానీ, అందుకై ప్రయాసపడుట, తద్వారా కుటుంబ జీవితంలో గల బాంధవ్యాలను, మధురానుభూతులను కోల్పోవుట మాత్రం ముమ్మాటికీ తప్పేసుమా! లోకస్తులవలె క్రైస్తవుల్లో అనేకులుండుట కడుశోచనీయం. ఎందుకంటే... క్రైస్తవులందరి దగ్గర పరిశుద్ధగ్రంథమంటుంది. ప్రతిదినం చదువుతారు. అవకాశమున్న చోటల్లా బోధిస్తుంటారు. బోధించు అవకాశం లేని వారు సహితం తమ తమ సాక్ష్యాలను ఇతరులతో పంచుకుంటుంటారు. ప్రభువు తమ యెడల చేసిన కార్యాలను అవతలి వారు వింటున్నా... వినకున్నా... ఏకరవు పెడుతుంటారు. మంచిదే! బోధించొచ్చు, సాక్ష్యాలు కన్పరచొచ్చు. కానీ తమకున్నదాంట్లోనే 'తృప్తి' కలిగుంటున్నారా? అన్నదే మిలియన్ డాలర్ ప్రశ్న! తాము కలిగున్న, ప్రతి దినం చదువుతున్న, ఇతరులకు క్రీస్తును బోధించే అవకాశమిస్తున్న పరిశుద్ధగ్రంథ వాక్యాలను ఎందరు క్రైస్తవులు తమ తమ జీవితాల్లో కన్పరుస్తున్నారు? ఆలోచించాలి! తెల్లవారి లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకొనే వరకు తమ జీవితాల్లో 'అసంతృప్తి'ని కన్పరచేవారు క్రైస్తవులే కారు! ఆశ కలిగుండుట మంచిదే గాని అత్యాశ కలిగుండుట మంచిదికాదు. అదే 'అసంతృప్తి'కి మూల కారణం. మనల్ని నిత్యం నడిపే దేవుని వాక్యం ఈ విషయమై ఏముంటుందో చూద్దాం...

**సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్పలాభసాధనమైయున్నది. మనమీ లోకములోనికి ఏమియు తేలేదు. దీనిలోనుండి ఏమియు తీసికొనిపోలేము. కాగా అన్నవస్త్రములు గలవారమైయుండి వాటితో 'తృప్తిపొంది' యుందము. ★**

దేవునిలో ఎదుగుతూ లోకంలో 'సంతృప్తి'గా ఉండేందుకు పై వాక్యం మనలో ఫలించాలి. ఆ ఫలాలను చూచిన వారందరూ...ఇంత సంతృప్తిని తమ తమ జీవితాల్లో ఎలా కన్పరుస్తున్నారని మన గురించి మాట్లాడాలి. తద్వారా అందరి ప్రభువైన యేసుక్రీస్తుకు మహిమ కలగాలి. -ఆమెన్ (ఆలాగున జరుగును గాక)

**(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)**

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



### నీ భోజనపు బల్లచుట్టు నీ పిల్లలు ఒలీవ మొక్కలవలె నుందురు. ★

**త**ల్లి గర్భంనుండి బయటకు వచ్చిన బిడ్డను చూచిన వారందరూ ఆ బిడ్డ అలా ఉన్నాడు, ఇలా ఉన్నాడని అనుకొనుట చూస్తుంటాం. ఆ శిశువును ఎంతో జాగ్రత్తగా చూడాలని ఆరాటపడిపోతుంటారు. ఆ శిశువు భవిష్యత్‌లో ఏలోటూ రాకుండుటకే ప్రతీ విషయంలో ఎన్నో ప్రణాళికలు వేస్తుంటారన్నది జగద్విదితం. కాని ఆ శిశువుకి తన తల్లిదండ్రులు ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలియదు. ఆ శిశువు నవ్వుతుంటే ఆ తల్లిదండ్రులు ఎంతో మురిసిపోతుంటారు. ఆ శిశువు కోరికలను తీర్చుటకై ఎంతో ప్రయాసపడుతుంటారు. తద్వారా వారెంతో ఆనందం పొందుతుంటారు. వారి కోరికలను కూడా వదిలి వారి బిడ్డ కోరికలను తీర్చుటకు ఆరాటపడుతుంటారు. అలాగే భూమ్మీద పుట్టిన ప్రతి మనిషికి కోరికలు అనేకంగా ఉంటాయి. వాటిని పొందుటకు అనేక శ్రమలు పడుతుంటారు. అది పొందకపోతే, పొందిన వాటితోనే జీవితాన్ని గడిపేస్తారు. స్థిరపడి ఒక స్థాయికి వచ్చిన తరువాత వారికి పెళ్ళి, పిల్లలు. ఆ పిల్లలను పెంచుటలో అనేక విధములైన జాగ్రత్తలు. వారిని మంచి స్థితిలో చూడాలని ఆశలు. ఆ పిల్లలు స్థిరపడిన తరువాత వారిమీద ఆదారపడి, ఉన్న కొద్ది జీవితాన్ని జీవించటం. అటూ తరువాత వారికి మరణం సంభవించి ఈ లోకంలో తమ జీవితాన్ని చాలించి వెళ్ళిపోతారు. వారు మరణించిన తరువాత సంతాప సభలు చేస్తూ, కుటుంబ సభ్యులు రెండుమూడు రోజులు గుర్తుంచుకుంటారు. తరువాత ఎవరి పని వారిది. ఇలానే వారి పిల్లలు జీవితంలోనూ జరుగుతుంది. ఇది తరతరాలుగా జరుగుతున్న నిత్య సత్యం. ఇందుకేనా మన జన్మ? తరతరాలుగా ఇలా జీవించుటకేనా? అలా ఎన్నటికీ కాకూడదు. శిశువు పుట్టక మునుపు తల్లి గర్భంలో దేవుడే ఆధారం. గాని అనేక బిడ్డలు పెరిగి పెద్దైన తర్వాత జీవించే జీవితంలో 'దేవుడు' అన్న పదానికే చోటులేకుండుట చూస్తుంటాం. దేవున్ని నమ్మిన వారిలో అనేకులు దేవునిపై ఆధారపడటం అంతగా కన్పడదు. నామకార్థానికే వీరికి దేవుడు. ఇదంతా ఆలోచిస్తే దేవునిపై ఆధారపడుతూ జీవిస్తున్న వారికి కొంత బాధాకరంగానే ఉంటుంది. ఇది చదువుతున్న మీరు కూడా ఆలోచించాలి! జీవితంలో 'దేవుడు' అన్న పదానికి ఎంత విలువుంచారో? ఎంత వరకు ఆధారపడ్డారో? గర్భంనుండి ఎంతో జాగ్రత్తగా బయటకు తీసిన దేవుడు మనలను జీవితాంతం జాగ్రత్తగా చూడరా? గ్రహింపులోపంవల్లే ఈ కొద్ది జీవితాన్ని సార్థకత చేసుకొనుటలో ప్రయాసపడుతుంటారేగాని మన:శాంతిగా బ్రతకుటలో అనేకులు విఫలమౌతున్నారు. ఇది వారి సుఖజీవనానికి వారినే ఉత్తరవాదులు చేస్తుందనుట నిజం కాదంటారా? అవుననే చెప్పాలి! ఎంత డబ్బున్నా సుఖంగా జీవిస్తున్నారని చెప్పలేరు. అన్ని ఎదుటే ఉంటాయి. గాని మన:స్పూర్తిగా తినలేరు. ఈలోకంలో చరస్థిరాస్తులు ఎన్నున్నా వాటిని అనుభవించే అవకాశం ఉండకపోవుటా చూస్తున్నాం. దానిక్కారణం ఆరోగ్యం లేక మరేదైనా కావచ్చు. ఈలోకంలో చరస్థిరాస్తులకై వెంపర్లాడనివారు దేవునిలో ఎంతో సంతోషంగా ఎదుగుతుంటాడు. పైన చెప్పుకున్నట్లు అన్నీఉన్నా కూడా ఏమీ అనుభించలేనివారు తమ కున్న చరస్థిరాస్తులను దైవాశీర్వాదంగా చెప్పుకొనుట అనేక సార్లు వింటుంటాం. ఇది ఆశీర్వాదమా?! అన్నీ ఉండి అనుభవించే స్థితి లేకపోతే దానిని దేవుడు ఆశీర్వాదమనలేదు. ఏదీ లేకపోయినా కుటుంబం యావత్తూ ప్రార్థనచేస్తూ సంతోషంగా భోజనం చేయుట ఆశీర్వాదమని దేవడు తన పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించారు. లోకంలో మన జీవన విధానం ఎలా ఉండాలోనన్నది తెలిపేందుకు అవసరమైన ప్రతీ మాట దేవుడు పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించారు. మనం వాటిని అనుసరిస్తే చాలు. మన బ్రతుకులు ఆనందంగా ఆశీర్వాదకరంగా ఉంటూ లోకస్థులకు మాదిరిగా కన్పడతాయి. ఇది క్రైస్తవులందరూ ఎరుగుట అవశ్యం.

**మీరును మీ దేవుడైన యెహూవా మిమ్మునాశీర్వదించి మీకు కలుగజేసిన మీ కుటుంబములును మీ దేవుడైన యెహూవా సన్నిధిని భోజనముచేసి మీ చేతి పనులన్నిటియందు సంతోషింపవలెను. ★**

పై వాక్యంలోవలె ఉండేందుకు ప్రతీవారు ప్రయత్నించాలి.

**గమనిక**

**అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్**

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

**'బ్లాక్ డే' నిర్వహించేవారు క్రైస్తవులా? : బ్రదర్ వైకెయార్**
**వాక్యానుసార వివరణ ఆగస్టులో**

# విశాఖయే తెలుగు బైబిలుకు పుట్టినిల్లు!

పరిశుద్ధ గ్రంథమైన బైబిలుకు మరొక పేరు సత్యవేదము. ఈ వేదము తెలుగులో ఏవిధముగా ఎన్ని దశలలో ఎంత మంది వ్యక్తుల శ్రమతో ఆవిర్భవించినదో వాటి పరిణామ క్రమము తెలుసుకోవాలనే ఆసక్తి ప్రతియొక్క తెలుగు క్రైస్తవునికి ఉండటం సహజం.



**కె.చిట్టిబాబు**
(డైరెక్టర్, పురాతత్వ మరియు పరిశోధనశాఖ) విశాఖపట్నం.

ఇప్పటికి 300 సంవత్సరాలకు పూర్వము అనగా క్రీ.శ.1712 వ సంవత్సరములో బొర్తొలోమయి జీగిన్‌బాగ్ అను ఒక మిషనరీ దక్షిణ భారత దేశములోని ట్రాంకుబారు పట్టణములో మొట్టమొదటిగా తెలుగుబాషలోనికి క్రొత్తనిబంధనను తర్జుమా చేయుట ప్రారంభించెను. కాని ఈ మిషనరీ తర్జుమా పూర్తికాకముందే క్రీ.శ.1719వ సంవత్సరమున పరమునకు చేరుకున్నారు.

బొర్తొలొమయి జీగిన్‌బాగ్ ప్రారంభించిన ఈక్రొత్త నిబంధన తర్జుమా పనిని షుల్జ్ అను జర్మనీ మిషనరి క్రీ.శ.1719 సంవత్సరము నుండి కొనసాగించెను. ఇతడు బహుబాషాకోవిదుడు, గొప్ప పండితుడు. ఇతడు ప్రభువు ప్రార్ధనను ఎనిమిది బాషలలో తర్జుమా చేసి దానిని తాటాకులు పై వ్రాయించి ప్రజలకు పంచిపెట్టెను. షుల్జ్ క్రీ.శ.1732 నాటికి పాత నిబంధన గ్రంథాన్ని తెలుగులోనికి తర్జుమా చేసి ఆ వ్రాతప్రతిని జర్మనీలోని హలీ విశ్వవిద్యాలయము పుస్తక భాంఢాగారంనందు ఉంచినచో భద్రముగా వుండునని తలచి దానిని విశ్వవిద్యాలయమునకు అప్పగించుట జరిగినది. అతడు వీలుకలిగినపుడు దానిని అచ్చువేయించ వచ్చునని తలచినాడు. కాని ఈ వ్రాతప్రతి యొక్క ప్రాముఖ్యత వారికి తెలియనందువలన దానిని ఎచ్చటో అశ్రద్ధగా పెట్టిరి. తరువాత దానికొరకై వెదికిరి గాని ఎవరికి దొరకలేదు. ఇట్లు అనేకులు పరిశుద్ధ గ్రంథమును తెలుగు భాషలోనికి తర్జుమా చేసినా చివరకు వారి ప్రయత్నాలు ఫలించలేదు. వీరి తరువాత ప్రభువు ప్రేరేపణ వలన ఈ పనిని చాల మంది కొనసాగించుచుండిరి గాని, తమ ప్రయత్నాలు మాత్రము వీడలేదు.

క్రీ.శ.1795 సంవత్సరములో కెప్టెన్ డాడ్సు అను ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగి పరిశుద్ధాత్మచే ప్రేరేపించబడిన వాడై బైబిలును తర్జుమా చేయుట మొదలుపెట్టి క్రొత్తనిబంధనలో కొంతభాగమును తెలుగులోనికి తర్జుమా చేసెను.

మరియొక సంవత్సరకాలములో ఈపని ముగియనుండగా కెప్టెన్ డాడ్సు మరణించెను. డాడ్సు చేసిన పనియొక్క విలువను గ్రహించలేకపోయిరి అతని సహోద్యోగులు. అందుచేత బైబిలు తర్జుమా యొక్క వ్రాతప్రతిని గూర్చి శ్రద్ధలేక ఎక్కడినో పెట్టిరి. తరువాత కాలములో ఆవ్రాత ప్రతిని ఒక చిత్తు కాగితములు కట్టగా భావించి కొంతకాలమైన తరువాత వారు వాటిని తగులబెట్టిరి.

తదనంతరకాలములో తెలుగుభాషలోనికి బైబిలును అనువదించిన వారిలో ముఖ్యులు విలియంకేరి, మార్ష్‌మన్, వార్డు అనువారు. వీరు సిరంపూరు త్రిమూర్తులుగా క్రైస్తవలోకానికి సుపరిచితులు. వీరు క్రీ.శ.1805 సంవత్సరములో క్రొత్త నిబంధనను తర్జుమా చేయప్రారంభించి ఆరు సంవత్సరములలో దానిని పూర్తి చేసియున్నారు. ముద్రణకు అంతయు సిద్ధమైన తరువాత క్రీ.శ.1812 సంవత్సరములో అచ్చువేయు ముద్రణాలయమునకు నిప్పంటుకొని ముద్రించబడిన కాగితములు, విలువైన వ్రాతప్రతులు, అచ్చులు కాలిపోయినవి. చివరకు వీరు చేసిన కృషియావత్తు నిష్ఫలమైనది.

ఇదే సమయములలో లండన్ మిషనుకు చెందిన జార్జిక్రాన్, ఆగస్టీన్ డిగ్రాంగు అను యిరువురు మిషనరీలు విశాఖపట్టణంనకు వచ్చి బైబిలును తెలుగులోనికి అనువదించుటకు ప్రయాసపడి యున్నారు. వీరు క్రీ.శ.1804 సంవత్సరములో విశాఖపట్టణమునకు చేరగానే బైబిలును తెలుగులోనికి అనువదించ మొదలుపెట్టిరి. డిగ్రాంగు తర్జుమా పని కొనసాగించుటలో ఆనందరాయర్ అను నొకని సహాయము తీసికొనెను. ఈ ఆనందరాయర్ బ్రాహ్మణ కులమునుండి క్రైస్తవుడిగా మారిన వ్యక్తి. వీరిద్దరు రెండు సంవత్సరాల కాల వ్యవధిలో క్రొత్త నిబంధనలో పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక ఆఖరివరకు తెలుగులోనికి అనువదించిరి.

డిగ్రాంగు గ్రీకు భాషలోనుండియు, ఆనందరాయర్ తమిళములో నుండియు తెలుగులోనికి అనువాదము చేసిరి. క్రీ.శ.1810 సంవత్సరము జూన్ నెలలో డిగ్రాంగు ఇట్లు వ్రాసెను. దేవుని వాక్యమును యథార్థముగ తెలుగులోనికి బాషాంతరము చేయుట ఆవశ్యకము. కావున మిషనెరీలు తక్కిన పనులన్నిటికన్న బైబిలు బాషాంతరము చేయుటకు ప్రాధాన్యత నియ్యవలెను. ఈపని ప్రారంభమైనందువలన నాకు చాల సంతోషము. ఇలా వ్రాసిన మరుసటి నెలలోనే డిగ్రాంగు మరణించెను. జూలై 12 వ తేదీన మరణించుచు డిగ్రాంగు ఈ చివరి మాటలు పలికెను. భాషాంతరము చేయుటకు నేను బ్రతికి యుండనవసరము లేదు. నేను లేకపోయినప్పటికి ప్రభువు ఈపనిని కొనసాగించును అనే నిరీక్షణతోనే అతడు మరణించెను. ఈయన చెప్పినట్లుగానే క్రీ.శ.1812 లో మత్తయి, మార్కు, యొహాను సువార్తలు తెలుగులో ప్రచురింపబడెను. తరువాత క్రీ.శ.1812 లో ప్రిట్‌చెట్ అనే మిషనరీ విశాఖపట్టణం వచ్చి, ఆనందరాయర్, జాన్ గోర్డనుల సహాయముతో క్రొత్త నిబంధన తెలుగు అనువాదము పూర్తి చేసెను. అనువాద పని ప్రారంభించిన ఆరేండ్లలో అనగా క్రీ.శ.1818 సంవత్సరమున క్రొత్త నిబంధన మద్రాసు నందు అచ్చువేయబడినది. ఇప్పుడు దాని ప్రతి యొకటి సికింద్రాబాదు సహాయ సంఘ పుస్తక భాండాగారములో భద్రపరచబడియున్నది. ప్రిట్ చెట్ 1824 లోను గోర్డను 1828లో మరణించిరి.

తొలి తెలుగు బైబిలు అనువాద ప్రక్రియ ఆయా కాలాలలో ఆయా ప్రాంతాలయందు అనేక మిషనెరీలచే ప్రారంభించబడి అనేక శోధనలను తట్టుకొని చివరకు విశాఖపట్టణంలోనే తొలి తెలుగుక్రొత్త నిబంధన రూపు దిద్దుకోవటం తెలుగు క్రైస్తవ లోకానికి మరిముఖ్యముగా విశాఖ క్రైస్తవులకు గర్వకారణం. తెలుగు బైబిలుకోసం ఇంతటి కృషి సల్పిన వారి సమాధులు విశాఖలోనే వుండటం ఒక విశేష ప్రాధాన్యత! అయితే వాటిని పరిరక్షించుటలోను, అనేక ఆత్మలు రక్షణకు కారకులైన వీరిని గురించి భావి క్రైస్తవ సమాజానికి తెలియజెప్పుటలోను, వీరిసేవలను గుర్తించుటలోను విశాఖ క్రైస్తవసమాజము పూర్తిగా విఫలులైనారని చెప్పక తప్పదు.

తెలుగు క్రైస్తవ చరిత్రలో ఇంతటి ముఖ్యమైన ఘట్టానికి కేంద్రమైన విశాఖ మహానగరమును క్రైస్తవలోకం గుర్తించకపోవటం, ఆ మహానీయుల సమాధులు పరిరక్షణ లేక అపరిశుభ్రవాతావరణంలో శిధిలాలుగా మిగిలియుండటం విచారించదగ్గ విషయం! కడు శోచనీయం!! ఇకపైనైనా ఈ విషయంలో అందరు ఏకాభిప్రాయంతో స్పందించాలని ఆశిస్తున్నాం. **(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)**

# మంచి మనసుకు మంచి రోజులు



బ్రదర్ పి.ఇమ్మానుయేలు
రిటైర్డ్ ఎస్‌బిఐ మేనేజర్
విశాఖపట్నం

ఈనాడు సమాజంలో నైరాశ్యం రాజ్యమేలుతోంది. ప్రతిఒక్కరిలో ఏదో ఒక విధమైన అసంతృప్తి, ఎంత ఉన్నా ఇంకేదోలేదన్న బాధ, మరేదో కావాలన్న ఆశ వారిని ఊపిరి సలపనివ్వడం లేదు. దీనికి కారణం దైవం మనకు ప్రసాదించిన వరాల పట్ల సరైన అవగాహన, కృతజ్ఞతాభావం లేకపోవడమే.

ఒకసారి దానియేలు అనే సువార్తికుడు కాలినడకన ప్రయాణం చేస్తూ ఓ ఊరికి చేరుకున్నాడు. ఈ లోపు ఆయన గారి కాలిజోళ్లు తెగిపోయాయి. కొత్తవి కొనుక్కుందామంటే జేబులో డబ్బులు లేవు. ఊరుకాని ఊరులో కాళ్ళకు చెప్పులు కూడా లేకుండా బోసికాళ్ళతో ఎలా నడవడం – ఎంత పనైపోయింది అని ఆ పెద్దాయన చాలా బాధపడుతున్నాడు.

అంతలోనే అసలు కాళ్లేలేని ఓ యాచకుడు నేలపై దేకుతూ అడుక్కుంటున్నాడు. ఆ దృశ్యాన్ని చూచిన సువార్తికునికి జ్ఞానోదయమైంది. తన కాళ్ళకు చెప్పులు లేకపోతే సలక్షణంగా, రెండు కాళ్ళను దేవుడు తనకు ప్రసాదించాడు. కళ్లు, కాళ్లు ముక్కు, చెవులు, నోరు తదితర అన్ని అవయవాలనూ ఎలాంటిలోపం లేకుండా తయారు చేసాడు. అందమైన ఆకృతితోపాటు, చక్కని ఆరోగ్యాన్నీ అనుగ్రహించాడు. ఈ భావన కలగగానే అంతకు ముందు కాళ్లకు చెప్పుల్లేవని బాధపడ్డందుకు దానియేలు సిగ్గుతో చితికి పోయాడు. దేవునిపట్ల కృతజ్ఞతతో ఆయన మనస్సు పొంగిపోయింది. వినమ్రతతో శిరస్సు వంచి దేవునికి మనసులోనే కృతజ్ఞతలు తెలిపాడు. మానవుడి మనస్సు చాలా సంకుచితమైనది. ఎంత ఉన్నా ఇంకా ఏదో లేదన్న వెలితి అతని మనస్సును కేలుకుతూనే ఉంటుంది. ఒక్కసారి మనం మన చుట్టూ ఉన్న సమాజం పై దృష్టిసారిస్తే, కళ్లులేనివాళ్లు, కాళ్లులేనివాళ్లు, రకరకాల అంగవైకల్యాలతో బాధపడేవారు, మానసిక స్థితి బాగాలేని వారు కనీసం ఒక్క పూట తిండికి నోచుకోని అభాగ్యులు ఒంటినిండా బట్టలు, తలదాచుకోవడానికి నీడ లేనివాళ్లు ఎంతటి దీనస్థితిలో బతుకులు వెళ్ళదీస్తున్నారో మనకు అర్థమౌతుంది.

అంతెందుకు మనం ప్రార్థన అయిన తరువాత చర్చినుండి బయటకు వచ్చేటప్పుడు దేవాలయం ముందు ఉన్న కుష్ఠురోగులు, కాళ్లు, చేతులూ లేని వికలాంగులు ఒంటినిండా కప్పుకోవడానికి బట్టలులేని స్త్రీలను ఎంతోమందిని మనం చూస్తాం. అలాంటి వారితో పొల్చుకుంటే మనం ఎంత అదృష్టవంతులమో తెలుస్తుంది. అలాంటి వారికి మనకు తోచినంతైనా సహాయం చేయక వారిని చూస్తూ బయటకు వచ్చేస్తాం.

బుద్ధి జీవులమైన మనం ఈ విషయాలను గురించి ఆలోచించగలిగితే సమాజంలోని నిరుపేదలు, నిస్సహాయులు నిత్య దారిద్ర్యంలో భారంగా జీవితాలు వెళ్ళదీస్తున్న అభాగ్యుల పట్ల మన బాధ్యత ఏమిటో తెలుస్తుంది. అందుకని, లేనిదాని కోసం అర్రులుచాచకుండా, దైవం మనకు ప్రసాదించిన అనుగ్రహాలను సద్వినియోగం చేసుకొంటూ ఆయనపట్ల కృతజ్ఞతతో ఉండాలి. నైతిక, ఆధ్యాత్మిక విషయాల్లో మనకంటే పైవారిని, ప్రాపంచిక విషయాల్లో మనకంటే క్రింది స్థాయిలో ఉన్న వారిని చూడాలని దేవదేవుని ఉపదేశాన్ని గమనంలో ఉంచుకోవాలి. మనం గనుక ఈ విధమైన మంచి ఆలోచనా దృక్పధాన్ని అలవరచుకోగలిగితే ఇహలోక జీవితమంధస్యమవుతుంది. పరలోక జీవితంలోనూ సాఫల్యం సిద్ధిస్తుంది. మన దేవుడు నిండుగా మిమ్మల్ని దీవించునుగాక!

## పనికిమాలిన 'డాక్టరేట్లు', 'డిగ్రీలు' తదితర 'బిరుదు'లతో లోకాతిశయం వెలగబెడుతున్న వారికోవిన్నపం!

**డా.నిరీక్షణ కె.కంచర్ల** గారు బైబిలు కాలేజీలకు సంబంధించి రాసిన "క్రైస్తవ వేదవిద్యా సంస్థలు – గుర్తింపు ఆవస్యకత" అయితే తెలుగు రాష్ట్రాల్లో సంచలనాలను రేపుతూనే ఉందని వింటున్నాం. అవును, డాక్టరేట్లు, డిగ్రీలు తదితర బిరుదులనిచ్చే కళాశాలకున్న విలువేపాటిదన్నది పట్టించుకోకుండా.. కేవలం తమ పేర్లకు ముందు, వెనుకాల డిగ్రీలు వేసుకునే అవకాశం కలుగుతోందన్న లోకాతిశయంతో మనలో అనేకులు ఆ యా బైబిల్ కాలేజీలు, యూనివర్సిటీలకు సర్టిఫికెట్ల కోసం పరుగులు తీస్తున్నారు. అలాంటి వారిలో తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖులుగా చెప్పుకునేవారు, టివిల్లో ప్రసంగాలు చేస్తున్నవారూ ఎందరో ఉన్నట్లు మా దృష్టికొచ్చింది. ఏ కాలేజీ లేక యూనివర్సిటీ ఎవరెవరికి డాక్టరేట్లు, డిగ్రీలు ఇచ్చింది? బిషప్, రెవరెండ్లు, బిరుదులు పొందిన వారి పరిస్థితేంటి? అలా ప్రతి విషయంపైనా 'క్రైస్తవనాడు' దృష్టిసారిస్తోంది.

అనవసరపు ఆర్భాటాన్ని, లోకాతిశయాన్ని వదిలి తమ పేర్లకు ముందు, వెనుక సేవకు ఏమాత్రం ఉపయోగకరం కాని డాక్టరేట్లు, డిగ్రీలు, బిషప్, రెవరెండ్, బిరుదులు తదితర వాటిని తొలగించుకుంటే మంచిదని సేవాభారం కలిగిన ఎందరో హితవుపలుకుతున్నారు. హితోక్తులు వినుట శ్రేయస్కరం అని 'క్రైస్తవనాడు' అనేక సందర్భాల్లో ప్రచురిస్తుంటుంది. దాన్ని ఈ సందర్భానా మరోసారి గుర్తుచేస్తున్నాం. కొందరు ఇంతకు మునుపు 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడిన ఇందుకు సంబంధించిన వార్తను బట్టి తమ పేర్లకు ముందున్న డాక్టరేట్ తదితర వాటిని తొలగించుకున్నారు. ఆ సంగతి వారి ప్రచురణల్లోను, పోస్టర్లలోను కనబడుతుంది. అలాంటి వారందరికీ ఈ సందర్భాన 'క్రైస్తవనాడు' ద్వారా అభినందనలు తెలుపుతున్నాం.

**పనికిమాలిన డాక్టరేట్లు, డిగ్రీలు, బిషప్, రెవరెండ్, బిరుదులు తదితర లోకాతిశయాన్నిచ్చే వాటని తొలగించండన్న అనేకుల కోరికను మన్నించి తొలగించుకున్నవారెవరో, తొలగించుకోకుండా వాటియందే అతిశయించువారెవరో.. తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లలో పాఠకులు చూడగలరు. అలాగే లోకాతిశయానికై వెంపర్లాడేవారిని ఆకట్టుకొని తమ పబ్బంగడుపుకుంటున్న బైబిల్ కాలేజీలు / యూనివర్సిటీల వ్యవహారాలేంటో తెలిపేందుకు ఏమాత్రం సంకోచించం.. వెనుదీయం. అందు తన మన తేడాలుండవు.**

### డాక్టరేట్ అంత సులువా?!

ఈమధ్య కాలంలో ఇతరులనేకులు – ఏం బ్రదర్ మీ క్రైస్తవుల్లో ప్రతి ఇంటిలో 'డాక్టర్లు' ఇద్దరు ముగ్గురు పైనే ఉంటున్నారు. మీలో 'డాక్టరేట్' పొందటం అంత సులువా అంటూ ప్రశ్నిస్తున్నారు. లోకాన, మనలోనూ అందుకు తగ్గ చర్చలు జరుగుతున్నాయనీ తెలుస్తోంది. అవును మరి, లోకాన ఏ యూనివర్సిటీ వారి నుంచైనా ఓ డాక్టరేట్ పొందాలంటే ఎంత కష్టతరమో? ఆలోచించాలి!

**క్రైస్తవులకున్న 'డాక్టరేట్లు', బిషప్, రెవరెండ్లు తదితర వాటిని బట్టి లోకాన జరిగే చర్చవల్ల యేసునామం దూషింపబడకూడదన్న అనేకుల ఆసక్తే మీకిలా తెలుపుతున్నాం. ఆ యా డిగ్రీలు (పనికిమాలినవి) పొంది తమ పేర్లకు ముందు వాటిని పెట్టుకొని అతిశయిస్తున్న వారెవరో ఇది చదివిన మీకు చూడాలని అనిపిస్తోందా? త్వరలో చూద్దురుగాని.** – బ్రదర్ వైకెయార్.

### యునైటెడ్ క్రైస్ట్ చర్చ్ వారి నిర్వహణలో..

# అంత్యకాలపు ఉజ్జీవ సభలు



వాక్యమందిస్తున్న రెవ.డా.డేవిడ్ రాయి

జూలై 8,9, విశాఖ : రెవ.డా.డేవిడ్‌రాయి ముఖ్య ప్రసంగీకులుగా 'అంత్యకాలపు ఉజ్జీవ సభలు' జరిపారు స్థానిక యునైటెడ్ క్రైస్ట్ చర్చ్‌వారు. రెండు రోజులు జరిగినీ సభల్లో వీడియోలు చూపుతూ బోధించారు రెవ.డా.డేవిడ్ రాయి. సంఘ పెద్దలు, విశ్వాసులు హాజరై వాక్యం విన్నారు.




పాల్గొన్న విశ్వాసులు

# విజయనగరం కంటోన్మెంట్ బాప్టిస్టు చర్చ్ ఛైర్మన్‌కు డాక్టరేట్



బి.మాసిలామణి

విశాఖపట్నం : విశాఖలో జరిగిన ఓ కార్యక్రమంలో సెయింట్ పాల్స్ థియోలాజికల్ కాలేజీ వారు విద్యార్ధులకు డిగ్రీలు ప్రధానం చేసారు. విజయనగరం కంటోన్మెంట్ బాప్టిస్ట్ చర్చ్ ఛైర్మన్ బి.మాసిలామణి (రిటైర్డ్ ఎంఆర్‌వో) 'డాక్టరేట్' సర్టిఫికేట్ అందుకున్నారు. సంఘ ఛైర్మన్‌గా అనితర సేవలందిస్తున్న మా మాసిలామణి గార్కి డాక్టరేట్ రావడం మాకెంతో సంతోషాన్నిచ్చిందని సంఘ విశ్వాసులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు.

# చాకిరేవు

-ఎడిటర్

**యేసు శిష్యులు ఈ క్రింద చెప్పబడినవారిలా ఉండరు!**

## 'లోకంలో' గొప్పోళ్లే మరి! 'దేవునిలో' దౌర్భాగ్యులేమో?! సరిచూసుకోండి!!!

❑ క్రీస్తులో 'సర్వీసు' 30 ఏళ్లకు పైమాటే? ❑ లోకంలో.... జీవితాంతం వరకు ❑ ఆస్తులకేం తక్కువలేదు ❑ సంఘంలో సమాజంలో గౌరవం లేదు ❑ సేవలో భ్రష్టత్వం ❑ సహకారంలో నిత్య దరిద్రం ❑ వాగ్దానాలకు కొదువలేదు ❑ వాగ్దానాలు నెరవేర్చుట లేఖనం నెరవేర్పన్నది గ్రహింపులేదు ❑ ఇట్టివారే దేవునిలో దౌర్భాగ్యులు ❑ ఇవి లేఖన పండితుల చర్చల్లో వినబడే మాటలు; మీరేమంటారు?

**వెదజల్లి అభివృద్ధి పొందువారు కలదు. 'తగిన' దానికన్నా 'తక్కువ' ఇచ్చి 'లేమికి' వచ్చువారు కలరు.★**

ఎవరైనా ఇట్టికోవకు చెందినవారు కారాదనే మా ఆశ.. ఆకాంక్ష. మన స్తోమతను బట్టి 'తగిన' దాన్ని మనమివ్వాలి. అంతేగాని ఏదో ఇచ్చాం కదా అని అనుకోరాదు. మన పరిస్థితి, హోదానుబట్టి ఇవ్వగలగితేనే మేలు. లేఖనం చెప్పిన సత్యమది. క్రీస్తు వెలుగులో నడువని, తన వెలుగును లోకానికి ప్రకాశింపనియ్యని క్రైస్తవులు వెలుగువారమని చెప్పుకున్నా.... వారు చీకటి వారేనని లేఖనం బయల్పరస్తుంది.

మనం మహిమనుండి అధిక మహిమ పొందవలసిన వారం. మన వెలుగు (ధనంకాదు) ప్రకాశించాల్సిందే. మీరు దేవుని వలన ప్రకాశిస్తున్నారా? లేక ధనం వలన మీకు గుర్తింపొచ్చిందా? దేవుని వలనైతే అజరామరం. ధనం వల్లనైతే కడకు ఇస్కరియోతుయూదా మరణం తథ్యం. ఇది లేఖన సత్యం. గ్రహించుట అందరికీ అత్యావసరం.

**ధనమును నమ్ముకొనువాడు పాడైపోవును ★**

## ఇచ్చుట నీవలనైతే.....!

**యెహోవా ప్రమాణము చేసియున్నాడు; ఆయన మాట తప్పనివాడు ★**

వాగ్దానం నెరవేర్చని వారు లేఖన వ్యతిరేకులే! అందువల్ల మాటిచ్చే ముందే ఆలోచించాలి. లేఖన వ్యతిరేకత ఆశీర్వాదాలను దరిచేరనివ్వదు. అందువల్ల అలాంటివారికి ఎంతున్నా మన:శ్శాంతుండదు. ఎందుకంటే శాంతినిచ్చే యేసు (వాక్యం) వారి దగ్గరలేరు కాబట్టి. వాక్య వ్యతిరేక క్రియల్ని మన బ్రతుకుల్లో దినదినం త్రుంచుకొనే అలవాటు చేసుకొనుట మేలు. తద్వారానే దేవుడు తన క్రియల్ని మనయందు లోకానికి కన్పరచి మనల్ని మహిమ పరచుట 'కడవరకూ' చూడగలం.

**దినమెల్ల ఆశలు పుట్టుచుండును. నీతిమంతుడు వెనుకతీయక ఇచ్చుచుండును ★**

పై వాక్యము ఎమంటుందో చూశారుగా! రోజంతా ఏదో ఒకటి కొనాలనో, ఇంకా ఇంకా సంపాదించిదాయాలనో ఆశలు పుడుతూనే ఉంటాయి. అలా చూస్తే... సంవత్సరపొడుగునా.... ఇంకా లోతుగా ఆలోచిస్తే జీవితాంతం వరకు ఆశలు పుట్టి దేవుని పరిచర్యలకు ఇవ్వనివ్వదు. అయితే నీతిమంతుడు అన్నమాట ప్రకారం చేయి వెనుక తీయక ఇస్తాడని దేవుడే పై లేఖనం ద్వారా మనకి బయల్పరుస్తున్నారు. దైవానుకూలురై ఆశీర్వాదాలు పొందగలమో లేక దైవవ్యతిరేకులై'పోతామో' అన్నది మన చేతుల్లోనే ఉంది.

**విశ్వాసఘాతుకుల మాటలు ఆయన వ్యర్థము చేయును. ★**

మనమిచ్చిన వాగ్దానపూర్వకమాటలైనా, దేవుని కొరకు చెప్పేవైనా, మరింకెలాంటివైనా ఫలించాలంటే మనం దేవుని యెడల విశ్వాసులమైయుండాలి. చెప్పిన మాటలు ఫలంచలేదంటే దాని క్కారణం వారు విశ్వాసఘాతుకులేనన్న మాట! ఇవి లేఖన సత్యాలు. అందరం గ్రహించి అనుసరించి ఆచరించుటమేలు.

# దైవజనులు



బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

దేవుని వాక్యానుసారం నేడు సేవకులు, బోధకులు, సువార్తికులుగా పిలువబడే వారందరూ చిత్తవృత్తిలో వర్తమానికులయిన దైవ జనులే! వీరి ఋజుమార్గము క్రీస్తే కావున ఆయనను మాదిరిగా వుంచి లేఖనాలను వివరించే వారుండాలని ప్రభువు కోరెను.

బోధకుడు దేవుని యొద్దనుండి పొందిన వర్తమానమును మాత్రమే ప్రజలకందించవలెనని పరిశుద్ధగ్రంథము 1 కొరింథీ 2:1-5 ద్వారా తెలుపుచున్నది. అతడు వాక్యాహారము కొదువగల ప్రాంతానికి లేదా సువార్త అందని వారి యొద్దకు గాని వెళ్లునప్పుడు తన వాక్చాతుర్యము ప్రదర్శించిగాని, మానవ జ్ఞానాతిశయంతో దేవుని మర్మములను ప్రకటించుటగాని చేయక అవుసరమగు రీతిలో స్వార్థరహితంగా బోధించి సువార్తకు తగు ప్రాధాన్యతనీయవలెను. అపొస్తులుడయిన పౌలయితే అన్యులమీద బలహీనతతోను, భయముతోను, ఎంతగానో వణకుచు మనుష్య జ్ఞానముపై ఆధారపడక దైవశక్తినే ఆధారముచేసికొని జ్ఞానయుక్తమైన తియ్యని మాటలు వినియోగించకయే వాక్యము బోధించెను. అట్లే దైవజనుడు దేవుని చిత్తమును బట్టి ఇచ్చినమాట కష్టమైనా తప్పడు. **"నీ కుడి చెయ్యి నిన్నభ్యంతరపరచిన యెడల దాని నరికి నీ యొద్దనుండి పారవేయుము; నీ దేహమంతయు నరకములో పడకుండ నీ అవయువములలో ఒకటి నశించుట నీకు ప్రయోజనకరము గదా"** యని మత్తయి 5:30లో వ్రాయబడెను. ఆలాగుననే యాకోబు 5:12లో **"నా సహోదరులారా, ముఖ్యమైన సంగతి ఏదనగా, ఆకాశము తోడనిగాని భూమి తోడనిగాని మరి దేని తోడనిగాని ఒట్టు పెట్టుకొనక, మీరు తీర్పు పాలు కాకుండునట్లు అవునంటే అవును, కాదంటే కాదు అని ఉండవలెను"** అని చెప్పబడినది.

దైవజనుడు మనుష్యులకు కాదు, దేవునికే ప్రాధాన్యతనిచ్చును. గలతీ 1:1-16న పౌలు ఇట్లనుచున్నాడు- **"ఇప్పుడు నేను మనుష్యుల దయను సంపాదించుకొనజూచుచున్నానా? దేవుని దయను సంపాదించుకొన జూచుచున్నానా? నేను మనుష్యులను సంతోషపెట్టగోరుచున్నానా? నేనిప్పటికిని మనుష్యులను సంతోషపెట్టువాడనైతే క్రీస్తు దాసుడను కాకయే పోవుదును"** (గలతీ 1:10) అటులనే దైవజనుడు డబ్బుకుగాని, శరీరమునకు (స్వ-సుఖమునకు) గాని ప్రాధాన్యతనివ్వడు. **"అందుకు దానియేలు ఇట్లనెను - నీ దానములు నీ యొద్దనుంచుకొనుము. నీ బహుమానములు మరి ఎవనికైన నిమ్ము; అయితే నేను వ్రాతను చదివి దాని భావమును రాజునకు తెలియజెప్పెదను"** (దానియేలు 5:17) మరియు 2 రాజులు 2:16-26 వివరించునదేమనగా, దైవజనుడు (ప్రవక్తయైన ఎలీషా) బేతేలునకు ఎక్కి వెళ్లుచూ తన త్రోవను తానుండగా చెంతనుగల పట్టణ బాలుర వచ్చి **"బోడివాడా ఎక్కిపొమ్మ"**ని రెండు సార్లు అపహస్యము చేయగా ప్రవక్త వెనుదిరిగి వారిని చూచి చేయునదిలేక యెహోవా నామమున వారిని శపించగా ప్రక్కన గల అడవి నుండిరెండు ఎలుగుబంట్లు వచ్చి ఆ బాలురలో నలువది రెండు మందిని చీల్చివేసెను. దీనికి మందు గురుశిష్యులిరువు (ఏలియా మరియు ఎలీషా ప్రవక్తలు) గిల్గాలు నుండి వెళ్ళుచుండగా ఎలీషా అర్థించిన రెండు పాళ్ళు ఏలీయా ఆత్మను అతడు దయచేయక మునుపే అగ్ని రథము, అగ్ని గుఱ్ఱములు కనబడి వీరిద్దరినీ వేరుచేయగా ఏలియా సుడిగాలిచేత ఆకాశమునకారోహణమాయెను. తత్ఫలితంగా తరువాయి దినములలో ఎలీషా తన సేవకుడైన గేహజీ అబద్ధమునకు ప్రతిఫలముగా జరిగించిన సంఘటన వలె (2రాజులు 5:27)పై బాలురను శపించెను.

సువార్తికుడు ఆత్మల సంపాదనే గురిగా ఆశయము కలిగియుండును. అందరి విషయములో స్వతంత్రుడైయుండియు అపొస్తలుడైన పౌలు ఎక్కువమందిని సంపాదించుకొనుటకై **"అందరికి నన్ను నేనే దాసునిగా చేసికొంటిన"**నెను. ఇంకను సువార్తను ప్రకటించుచున్నా అతనికి అతిశయ కారణము లేదని ఆ భారము అతనిపై మోపబడియున్నదని, ఒకవేళ సువార్తను ప్రకటించకపోయినచో అది అతనికి శ్రమయని వెల్లడించెను. రక్షణ కొరకై యూదులను సంపాదించుకొనుటకు యూదుల యెడల యూదునివలె ఉండెడివాడు.

బోధకుడు ఎప్పుడూ యథార్థముగా మాట్లాడును. కపటము, వేషధారణ అతనిలో ఉండనేవుండవు. 1థెస్స2;1-4 చూడగా పౌలు సిల్వానులు థెస్సలోనీక యులకు పత్రిక వ్రాస్తూ సువార్త కొరకు వారి యొద్దకు వెళ్లియుండుట వీరికెంత మాత్రము కాలయాపన (సమయం వృధాపరచుట) కాదని, దానికిముందు ఫిలిప్పీలో యెంతగానో దైవసేవలో శ్రమపడినట్లును. అవమానమునొందినట్లును, సువార్త బోధించుటకై దేవుని నుండి ధైర్యము తెచ్చుకొన్నట్లుగాను వివరించి నారు. ఎందుకనగా వారి బోధ కపటమైనదికాదు. అపవిత్రమైనది కాదు. మూసయుక్తమైనది కానే కాదుగాని సువార్తపని అప్పగించుటకు వారు యోగ్యులని దేవుని వలన ఎంచబడినవారై మనుష్యులను సంతోషపెట్టువారు కాక మన హృదయములను పరీక్షించు దేవునినే సంతోషపెట్టువారై బోధించుచున్నట్లు వ్యక్తపరచినారు.

( మిగతా వచ్చే సంచికలో)

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# శరీరకార్యములు

రక్షింపబడిన విశ్వాసులు శరీరకార్యములను విసర్జించి ఆత్మానుసారముగా జీవించాలి. పరిశుద్ధ గ్రంథములో ఆత్మకార్యములు ఏమిటో శరీరకార్యములు ఏమిటో స్పష్టముగా తెలియజేయబడినవి. వాక్యమును అనుసరించి నీలో శరీరకార్యములు ఉంటే వాటిని విడిచిపెట్టి, శరీరమును దాని యిచ్ఛలతో కూడ సిలువ వేసి పరిశుద్ధాత్మతో నింపబడి ఆత్మానుసారముగా నడుచుకోవాలి.

**'నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా ఆపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టివాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను. క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు.'**

– గలతీ 5:16,17,19–21,24

శరీరమునకు ఆత్మకును మధ్య ప్రతిదినము యుద్ధము జరుగుతూనే ఉంటుంది. ఈ నిరంతర పోరాటములో నీవు శరీరముపై విజయము పొందాలంటే పరిశుద్ధాత్మ శక్తితో నింపబడాలి. శరీరకార్యములను నెరవేర్చేవారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేరు; నరకపాత్రులవుతారు. శరీరకార్యములలో ఏ పాపము నీలో ఉన్నా నీ ఆత్మీయజీవితమును పాడుచేస్తుంది. కావున నీవు వీటిని తొలగించుకోవాలి.

**1) జారత్వము :** వివాహమునకు ముందు, వివాహానంతరం జరిగించే అక్రమ లైంగిక సంబంధమైన పాపములన్నీ జారత్వము క్రిందకే వస్తాయి. జారత్వము వలన కుటుంబములు పతనమైపోతాయి. జారత్వము జరిగించువాడు కేవలము బుద్ధిహీనుడు, తన స్వనాశనమును కోరుకొనువాడని వాక్యములో ఉంది. అనుదినము వార్తలలో అక్రమ సంబంధములు కలిగియుండి వ్యభిచారము జరిగించే వారిని గూర్చి చూస్తూనే ఉంటాము. జారత్వము నిన్ను నాశనము చేస్తుంది గనుక జారత్వమునకు దూరముగా పారిపోవాలి.

**2) అపవిత్రత :** పాపపు తలంపులు, శరీరేచ్ఛలు సహజముగా ప్రతి మానవునిలో కలుగుతూనే ఉంటాయి. వాటిని నెరవేర్చుకుంటూ పోతే నీలో అపవిత్రత చోటు చేసికుంటుంది. రక్షింపబడిన దేవుని బిడ్డలు యేసురక్త ప్రోక్షణలో శరీరేచ్ఛలను చెరపట్టి బంధించి నీ హృదయములు పవిత్రముగా కాపాడుకోవాలి.

**3) కాముకత్వము :** ఈ రోజుల్లో చూస్తే హోమోసెక్సువాలిటి, లెస్బినిజమ్ వంటి స్వలింగ సంపర్కము అనే పాపములు విస్తారముగా జరుగుతున్నాయి. ప్రజలు కామముతో కళ్లు మూసుకొని కామాంధులై వ్యభిచార పాపము చేస్తున్నారు. సొదొమ గొమొఱ్ఱలతో ప్రజలు ఈ విధమైన పాపము చేయుటవలన దేవుడు అగ్ని గంధకములతో ఆ ప్రదేశమును కాల్చివేశాడు. అది అంత భయంకరమైన పాపము. కాముకత్వమును నీ హృదయములో నుండి తొలగించుకోవాలి.

**4) విగ్రహారాధన :** విగ్రహారాధన అంటే చెక్కబడిన విగ్రహములకు సాగిలపడటము మాత్రమే కాదు గాని దేవునికన్న ఎక్కువగా వేటిని ప్రేమించినా అవి నీ హృదయములో విగ్రహాలుగా నిలిచిపోతాయి. కాబట్టి నీ పూర్ణ హృదయముతో పూర్ణాత్మతో దేవునినే ప్రేమించాలి. ఆయనే పూజనీయుడు, యుగయుగ ములకు దేవుడైయున్నాడు.



**డా.జాయ్ చెరియన్**
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైదరాబాద్)

**5) అభిచారము :** అభిచారమంటే మంత్ర శక్తులను ఆశ్రయించడము. ఇట్టి పాపములను విడిచిపెట్టి సజీవుడైన జీవముగల దేవునినే ఆశ్రయించాలి. ఆయన ఎంతైన నమ్మదగిన దేవుడు. సర్వశక్తి గలిగిన దేవుడు. ఆయనకు అసాధ్యమైనది ఏదీలేదు. అందుకే దావీదు భక్తుడు దేవుడే నా ఆశ్రయము, ఉన్నత దుర్గము, రక్షణ శృంగము నా కొండ నా కోట ఆయనే అంటున్నాడు. దయ్యపు శక్తులైన మంత్ర తంత్రములను శకునములను నాశ్రయించుకుండ దేవునినే ఆశ్రయించాలి.

**6) ద్వేషము :** విశ్వాసులలో ద్వేషము ఉండకూడదు. నీ హృదయం ప్రేమతో నింపబడాలి. యేసు ప్రభువు ఎవరినీ ద్వేషించలేదు. కాబట్టి నీవు ఎప్పుడూ ఎవరిమీద ద్వేషమును ఉంచుకోవద్దు. భార్య భర్తల మధ్యలో అభిప్రాయ భేదములు వచ్చి ఒకరిని నొకరు గాయపరచుకున్నా వెంటనే మరచిపోవాలి. క్షమించాలి. ఒకరినొకరు ప్రేమించుకోవాలి. పరిచర్య చేయాలి. అప్పుడే దేవుని కృప నీ పిల్లల మీద, కుటుంబము మీద ఉంటుంది. కొందరు భార్యాభర్తలు ద్వేషించుకొంటే కొన్ని సంవత్సరములు మాట్లాడుకోకుండ ఉంటారట. ద్వేషమున్న చోట దేవుని ఆత్మకార్యములు జరుగవు కాబట్టి ద్వేషము నీలోనుండి తొలగించుకోవాలి.

**7) కలహము :** ద్వేషమున్నచోట కలహము ఉంటుంది. కలహమునకు దూరముగా ఉండుట నరులకు ఘనత అని వాక్యంలో ఉంది. ఇంట్లో కలహించకూడదు. ఎవరైనా కలహిస్తే నీవు మౌనంగా ఉండి ప్రార్థించే దైవశక్తి పొందాలి. భార్యా భర్తలిద్దరు కలహిస్తే పిల్లలు ఏమైపోతారు. ఇంటి వాతావరణం అసమాధానముతో నిండిపోతుంది. అట్టి కుటుంబములపైకి దేవుని కనికరము ఎలా వస్తుంది? భర్త కలహిస్తే భార్య మౌనంగా ఉండి తగ్గించుకొని ప్రార్థించి క్షమాపణ అడిగితే దేవుని సమాధానము ఆ కుటుంబముపై దిగుతుంది. ప్రతి కుటుంబము పరలోకమునకు ప్రతిబింబముగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు. మాటకు మాట, దెబ్బకు దెబ్బ విశ్వాసులకు తగదు. వీటికి విశ్వాసులు దూరముగా ఉండాలి.

**8) మత్సరములు :** దేవుని బిడ్డలు ఏ వివాదములకు చోటివ్వద్దు. మత్సరమున్నచోట వివాదము, ప్రతి నీచకార్యముంటుంది. కావున నీవు వివాదములకు దూరముగా ఉండాలి.

**9) క్రోధములు :** కోపము వలన నీకు ఏ మేలు జరుగదు. నీవు కోపగించినప్పుడు నీ నరములు కండరములు బిగుసుకుంటాయి. బి.పి. ఎక్కువ అవుతుంది. నీ ముఖము వికారమయిపోతుంది. అందుకే కోపము మానుము; ఆగ్రహము విడిచిపెట్టుము; వ్యసనపడకుము అది కీడుకే కారణమని వాక్యంలో ఉంది. కాబట్టి కోపము విడిచిపెట్టి ఎల్లప్పుడు సంతోష సమాధానములతో జీవించాలి. చిన్న బిడ్డలు పోట్లాడుతూరు; ఒకరినొకరు కొట్టుకుంటారు గాని మరుక్షణమే కలసిపోతారు. అలాగు చిన్నబిడ్డవలె నీ మనసు మారిపోవాలి.

**10) కక్షలు :** కొందరు ఎప్పుడో ఎవరో చేసిన తప్పును మనసులో పెట్టుకొని పగతో ప్రతీకారము తీర్చుకోవాలి. కక్ష సాధించాలనుకోవడం మంచిది కాదు. అది దైవ స్వభావమునకు విరుద్ధమైనది కాబట్టి నీలో నుండి తొలగించుకోవాలి. అన్నిటిని వెంట వెంటనే మరచిపోవాలి. క్షమించాలి. నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు.

**11) విమతములు :** విమతములు అంటే భిన్నాభిప్రాయములు. సాతానుడు విశ్వాసులను చెదరగొట్టుటకు నానారకములైన బోధలను వాని తంత్రములుగా వాడుతాడు. దేవుని వాక్యము ఏమి చెబుతుందో దానినే అనుసరించాలి. పరిశుద్ధాత్ముడే బోధకుడుగా, దేవుని వాక్యమే నీ బోధగా ఉండాలి. విమతములకు చెవి యొగ్గకూడదు.

**'మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక'.** – గలతీ 1:8

దేవుని వాక్యమునకు భిన్నముగా ఉన్న దేనినీ నమ్మకూడదు. వాక్యము నీ పాదములకు దీపముగా నీ త్రోవకు వెలుగైయున్నది. కాబట్టి దేవుని వాక్యము నుండి వైదొలగి విభిన్న బోధల తట్టు తిరుగవద్దు.

**12) భేదములు :** కొందరు ఇతరుల మధ్యలో విభేదముల పుట్టించడమే పనిగా పెట్టుకుంటారు. కుటుంబములలో, సంఘములలో భేదములు పుట్టిస్తు ఐక్యతను పాడుచేస్తారు. కుటుంబములోనైనా సంఘములోనైనా ఐక్యత ఉన్నప్పుడే దేవుని ఆశీర్వాదము, శాశ్వత జీవము ఉంటుంది. (కీర్తన 133) విభేదములు పుట్టించడము సాతాను స్వభావము కావున నీవు వీటికి దూరముగా ఉండాలి.

**13) అసూయలు :** ప్రేమ లేకుంటే ఈర్ష్య, అసూయలు చోటు చేసుకుంటాయి. ప్రేమయందు నిలిచియుండని వాడు మరణమందు నిలిచియుంటాడు. వాడు హత్య చేయుటకు కూడ వెనుకతీయడు. హృదయములోనున్న కల్మషము వానిని ఆ విధముగా నడిపిస్తుంది. నీ మాటలు, క్రియలు, ప్రవర్తన మారిపోతుంది. కాబట్టి నీ హృదయంలో నుండి అసూయను తొలగించుకొని హృదయం ప్రేమతో నింపుకోవాలి.

**14) మత్తతలు :** మద్యముతో మత్తులై యుండకూడదని వాక్యం తెలియజేస్తుంది. విశ్వాసులు ఆత్మపూర్ణులై యుండాలి. విశ్వాసులు త్రాగుడుకు దూరముగా ఉండాలి. త్రాగినప్పుడు మత్తులో మునిగి వివేచన కోల్పోయి చేయరాని కార్యములు చేస్తావు; మాట్లాడకూడని మాటలు మాట్లాడుతావు. త్రాగుడు అనే బలహీనత వలన అనేక కుటుంబములు కూలిపోతున్నాయి.

**'ఎవరికి శ్రమ? ఎవరికి దుఃఖము? ఎవరికి జగడములు? ఎవరికి చింత? ఎవరికి హేతువులేని గాయములు? ఎవరికి మంద దృష్టి? ద్రాక్షారసముతో ప్రొద్దుపుచ్చువారికే గాదా, కలిపిన ద్రాక్షారసము రుచిచూడ చేరువారికే గదా. ద్రాక్షారసము మిక్కిలి ఎఱ్ఱబడగును. గిన్నెలో తళతళలాడుచుండగను త్రాగుటకు రుచిగా నుండను దానివైపు చూడకుము పిమ్మట అది సర్పమువలె కరచును. కట్లపాామువలె కాటువేయును. విపరీతమైనవి నీ కన్నులకు కనబడును. నీవు వెఱ్ఱిమాటలు పలుకుదువు. నీవు నడిసముద్రమున పండుకొనువానివలె నుందువు. ఓడకొయ్య చివరను పండుకొనువానివలె నుందువు. – నన్ను కొట్టినను నాకు నొప్పి కలుగలేదు. నామీద దెబ్బలు పడినను నాకు తెలియలేదు. నేనెప్పుడు నిద్ర మేల్కొందును? మరల దాని వెదకుదును అని నీవనుకొందువు.'** – సామెతలు 23:29–35

త్రాగుబోతులు దరిద్రులవుతారు కాబట్టి త్రాగుడు అలవాటు నీలో నుంటే దానిని విడిచిపెట్టాలి.

**15) అల్లరితో కూడిన ఆటపాటలు :** పెద్ద శబ్దముతో మ్యూజిక్, సినిమా పాటలు పెట్టుకొని పోకిరిచేష్టలు చేస్తు అల్లరితో కూడిన ఆటపాటలు విశ్వాసులకు తగవు. ఇటువంటి కార్యములున్న చోట దేవుని ఆత్మ ఉండదు.

**'మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు మొదలైనవాటియందు నడుచుకొనుచు, అన్యజనుల ఇష్టము నెరవేర్చుచుండుటకు గతించిన కాలమే చాలును.'** –1 పేతురు 4:3

ఈ రోజులలో క్రైస్తవుల శుభకార్యములలో పెళ్లిళ్లు, పుట్టిన రోజులలో సినిమా పాటలు, అల్లరితో కూడిన ఆటపాటలుండటము సిగ్గుచేటు. రక్షింపబడిన తరువాత అన్యజనులవలె ఉండకూడదు. ప్రాచీన స్వభావమును విడచి నవీన స్వభావము ధరించుకోవాలి. నీ జీవితములో నీ ఇష్టము కాదు దేవుని చిత్తము నెరవేర్చాలి. గొఱ్ఱె, శరీరమునకు ఏదైనా మురికి అంటితే ఏదైనా చెట్టుకుగాని గోడకుగాని దాని శరీరమును రుద్దుకుంటూ మురికిని వదిలించుకుంటుంది. అంత వరకు అది నెమ్మదిగా ఉండదు. విశ్వాసులు గొఱ్ఱెలతో పోల్చబడ్డారు. నీకు ఏదైనా అపవిత్రత, లోకమాలిన్యము అంటుకుంటే యేసురక్తములో కడుగబడి పరిశుద్ధపరచబడాలి.

పైన పేర్కొనబడిన శరీర కార్యములలో ఏదీ విశ్వాసులలో ఉండకూడదు; ఉంటే ప్రార్థన ద్వారా తొలగించుకోవాలి. శరీర కార్యములు జరిగించేవారు దేవుని రాజ్యమునకు వారసులు కాలేరు. దేవుని ఉగ్రత అట్టివారిపైకి వస్తుంది. కాబట్టి శరీరకార్యములు జయించి ఆత్మనియమములలో నడుచుకోవాలి. దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గముతో శరీర కార్యములను చంపివేయాలి. దేవునికి లోబడి యుండి దేవుని వాక్యము ఎత్తిపట్టి అపవాదిని ఎదిరించాలి. అప్పుడు వాడు నీ యొద్ద నుండి పారిపోతాడు.

**'కావున భూమిమీదనున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపి వేయుడి. వాటివలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదికి వచ్చును.'**

– కొలస్సీ 3:6

**'అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను విగ్రహారాధికులైనను వ్యభిచారులైనను ఆడంగితనముగల వారైనను పురుషసంయోగులైనను దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు. మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసుక్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి."**

– 1 కొరింథీ 6:6–11

ఎవరు కూడ పుట్టుకతో పవిత్రులు కారు. యేసు రక్తము చేత మనము కడుగబడి పరిశుద్ధ పరచబడ్డాము. కావున నీవు ఇక పాపము జోలికి పోకూడదు. ప్రాచీన స్వభావమును వదిలిపెట్టి నవీన స్వభావమును ధరించుకోవాలి.

**'కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొని మీ చిత్తవృత్తియందు నూతన పరచబడినవారై, నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనవలెను.'**

– ఎఫెసీ. 4:22–24.

**లోకోక్తులు**

- నీలో నీకు ప్రశాంతత లేకపోతే మరెక్కడా దాన్ని పొందలేవు - చేగువేరా
- అనుభవం.. ఓ అద్భుతమైన అధ్యాపకుడు - ప్లినీ



**ప్రొఫెసర్ పి.శామ్ కుమార్** 9 666 444 222
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో
నిరీక్షణ టి.వి.లో ప్రతిరోజు మధ్యాహ్నం 1:30 ని॥ లకు
**వాక్యాన్వేషణ**
కార్యక్రమాన్ని చూడండి!

**విదేశాల్లో తక్కువ ఖర్చుతో డాక్టర్ (యం.డి.) కోర్స్!**

**GOOD NEWS**

***For those who wants to study MBBS (MD) in Abroad***

***University tuition fee:*** Rs.17,30,000
(can be paid on installments)

***Course :***
5 1/2 Years

***Admission Letters, visa, medical, embassy, ministry of external affairs documentation works and Flight Ticket:*** Rs. 1,00,000

***Scholarship will be given for merit students.***

Consultancy service charges Rs. 50,000 only

*Please contact for immediate Admission and more details:*
**+91 9866 060 731, 9963700488, 7680866877**

ADVT.

**MARANATHA THEOLOGICAL SEMINARY**
(Formerly known as 'Maranatha Veda Patasala' - Hyderabad)
(A Ministry of Maranatha Visvasa Samajam)
మరనాత థియొలాజికల్ సెమినరి
హైదరాబాదు - HYDERABAD



Dr. Nireekshana Kancharla
Director - Maranatha Theological Seminary

Rev. G. Moses Choudary
Founder & President - Maranatha Visvasa Samajam

Courses - Accredited by ATA

| Course | Eligibility | Duration |
|---|---|---|
| Dip.Th | 10th Pass | 2 Years |
| B.Th | Inter Pass | 3 Years |

Education in both English & Telugu Medium
ఇంగ్లీషు & తెలుగులో బోధింపబడును

| | | |
|---|---|---|
| M.Div Distance | B.Th/Any Recog. Degree | 3 Years |

(Accredited by CFNABS - USA)



MTS Students 2016 - 2017



MTS Faculty



MTS Library

- **Admissions are in Progress**
- అడ్మిషన్లు జరుగుచున్నవి వెంటనే సంప్రదించండి
- ఆసక్తి గల యువతి యువకులు అప్లికేషన్ నిమిత్తం రూ. 100/- పంపి పొందగలరు

Director / Dean
Maranatha Theological Seminary
12-7-133/81/21, Raghavendra Nagar
Kukatpally, Hyderabad - 500072
Ph: 90113 33464, 98497 46464
Email: mtshyd2016@gmail.com

VOCATIONAL COURSES FOR WOMEN
స్త్రీలకు ప్రత్యేక వృత్తి విద్యా కోర్సులు

Painting Embroidery Computer Tailoring

విజయనగరంలో.. సిరంపూర్ యూనివర్సిటీ!

# డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా బైబిలు డిగ్రీ పొందే అవకాశం!!



మాట్లాడుతున్న 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్

**విజయనగరం :** ప్రముఖ యూనివర్సిటీగా క్రైస్తవుల్లో గుర్తింపున్న సిరంపూర్ యూనివర్సిటీ సహకారంతో స్థానిక సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్‌లో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా బైబిలు డిగ్రీ పొందేందుకు అవకాశమేర్పడింది. క్రైస్తవులు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా డిగ్రీలు పొందేందుకు ఎంతో ఉపయోగకరంగా ఏర్పాటు చేసింది సిమ్స్ సంఘం. అందుకు సంఘ సెక్రటరీ 'సంఘమిత్ర'డా.ఆర్.ఎస్.జాన్ చేసిన కృషే కారణమంటున్నారు పాస్టర్లు, విశ్వాసులు. రాబోవు రోజుల్లో సేవకు సర్టిఫికేట్ల అవసరం అతిముఖ్యమన్న అభిప్రాయాల్ని స్థానిక కాపర్లు వ్యక్తపరిచారు. ఇలాంటి విపత్కర తరుణంలో ఇది ప్రారంభమవడం సేవకులకు ఎంతో మేలుకరమనీ వారన్నారు.

డిస్టెన్స్ ఎడ్యుకేషన్ శాఖ ప్రారంభోత్సవానికి రావాల్సిన బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డా.పి.యన్.ఎస్.చంద్రబోస్ రాలేకపోయారు. అందుక్కారణం - విజయవాడలో ఆయన రావాల్సిన ఫ్లైట్ కాన్సిల్ కావడమేనట! విజయనగరంలో దూరవిద్య ద్వారా బైబిల్ చదువుకు విపరీత డిమాండ్ ఉందని నాటి సమావేశం చెప్పకనే చెప్పిందన్నది పాల్గొన్న పాస్టర్లు, విశ్వాసులు అభిప్రాయపడ్డారు.



పాస్టర్ గండి సామ్యూల్ జాన్

# 88వ, పుట్టినరోజు వేడుక



బ్రదర్ గండి సామ్యూల్ జాన్

**పియం పాలెం, విశాఖ :** స్థానిక బేతెల్ అసెంబ్లీ పాస్టరు గండి సామ్యూల్ జాన్ తన 88వ, పుట్టిన రోజు వేడుకను కుటుంబీకులు, సంఘస్తుల మధ్య జరుపుకున్నారు. మన 'క్రైస్తవనాడు' పేపరు ఎడిటరైన బ్రదర్ వై.కనకరాజు దంపతులకు బాప్తిస్మమిచ్చింది వీరే. బ్రదర్ గండి సామ్యూల్‌జాన్ దంపతులు, కుటుంబీకులు ఎడిటర్ కుటుంబీకులను ఎంతో ప్రేమిస్తారు. ఈ సందర్భాన వారికి వారి కుటంబీకులకు ఎడిటర్ కుటుంబీకులు అభినందనలు తెలిపారు.. వారికోసం ప్రార్థిస్తుంటామనీ తెలిపారు.



# సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో ఇఫ్తార్ విందు




కార్యక్రమంలో మాట్లాడుతున్న బ్రదర్ ఎ.ప్రేమ్‌కుమార్ మరియు పాల్గొన్న నాయకులు

**సదాశివపేట:** స్థానిక రాజకీయ నాయకులు, క్రైస్తవ నాయకులు, విశ్వాసులు, ప్రజలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు స్థానిక ముస్లిం ప్రముఖులు. ఈ విందులో క్రైస్తవుల తరపున ఆహ్వానించబడిన బ్రదర్ ప్రేమ్‌కుమార్ మైనారిటీలందరూ ఒకే వేదికగా ఏర్పాడాల్సిన అవసరముందన్నారు. దానికి వారందరూ స్పందించి ఇది మంచి ఆలోచన అని, అందుకు తగ్గ ప్రణాళికలు రాబోవు రోజుల్లో వేద్దామన్నారని తెలుస్తోంది. మైనారిటీలకు ప్రభుత్వపరంగా మేలు జరిగేందుకు అందరూ ఉన్న ఒక కమిటీ ఏర్పాటుచేయాల్సిన అవసరముందన్న బ్రదర్ ప్రేమ్‌కుమార్‌ను చిన్నవాడవైనా మంచి సలహా ఇచ్చావని అభినందించారని తెలిసింది.

జమూతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడు ఎండి అంజాద్ హుస్సేన్ తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్న, ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పట్టణ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పిల్లోడి విశ్వనాథం విచ్చేసి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలందించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ పాండురంగారావు రామదాసీ, అబ్దుల్ రెహ్మాన్ కాస్మి, ఎండి అఫ్జల్, కౌన్సిలర్ చింతా గోపాల్, జైరాం గౌడ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.